# IIT Hyderabad's Largest-Ever Graduating Class Marks 15th Convocation; 1,398 Students Graduated

*Padma Vibhushan Dr. Padma Subrahmanyam Inspires Graduates to Blend Scientific Excellence with India's Timeless Wisdom*

**Highlights**

- **First graduating batches of B.Tech** in IC Design & Technology and the **IITH–Deakin Joint Doctoral Programme** mark key academic milestones.
- 5 Gold Medals and 44 Silver Medals were presented to outstanding students for academic excellence and all-round achievement.
- IIT Hyderabad unveiled its official Sanskrit Motto — "नवोन्मेषेण देश निर्माणम्" (Nation Building through Innovation), reaffirming its vision of innovation-led national development.

---

**Hyderabad, July 18, 2026:** The **Indian Institute of Technology Hyderabad (IITH)** celebrated its **15th Convocation**, conferring degrees upon a **record 1,398 students**—the largest graduating class in the Institute's history. The ceremony brought together graduating students, parents, faculty members, alumni and distinguished guests to celebrate academic excellence, innovation and the beginning of a new chapter in the lives of the graduating class.

The Convocation was graced by **Padma Vibhushan Dr. Padma Subrahmanyam**, internationally acclaimed Bharatanatyam exponent, scholar and Distinguished Professor at IIT Hyderabad, as the **Chief Guest**. **Dr. B. V. R. Mohan Reddy**, Chairperson, Board of Governors, IIT Hyderabad, presided over the ceremony and conferred the degrees, while **Prof. B. S. Murty**, Director, IIT Hyderabad, presented the Institute's Annual Report highlighting the institution's significant achievements in academics, research, innovation, global collaborations and societal impact over the past year.

This year's graduating class comprised **489 B.Tech, 528 M.Tech, 191 Ph.D., 111 M.Sc., 40 M.Des., 18 B.Des., 11 M.A., 6 M.S., and 4 Diploma in Engineering Science** graduates, reflecting IIT Hyderabad's continued academic growth and strong emphasis on advanced research and postgraduate education.

**List of Graduating Students - Class of 2026:**

| Sl.No. | Program | | No. of Degrees |
|---|---|---|---|
| 1 | BTech | | 489 |
| 2 | BDes | | 18 |
| 3 | Diploma in Engineering Science | | 04 |
| 4 | MA (Development Studies and Health, Gender & Society) | | 11 |
| 5 | MSc | | 111 |
| 6 | MDes | 27 | 40 |
| | MDes by Practice | 13 | |
| 7 | MTech | 458 | 528 |
| | MTech (From BTech conversion) | **4 | |
| | MTech (Direct BTech to PhD) | ***11 | |
| | MTech (PhD conversion) | **** 5 | |
| | Executive MTech | 6 | |
| | Online MTech | 44 | |
| 8 | MS (By Coursework) | | 5 |
| | MS (By Research) | | 1 |
| 9 | PhD | | 191 |
| | | **Total** | **1398** |

** 04 Students are being awarded BTech & MTech Degrees under Dual Degree conversion program
*** 11 Students are being awarded MTech and PhD Degrees under Direct BTech to PhD program.
**** 5 Student are being awarded MTech and PhD Degrees under Dual Degree conversion program

The Convocation recognised outstanding academic achievement through the presentation of **5 Gold Medals and 44 Silver Medals**. The **President of India Gold Medal** for the highest overall CGPA in B.Tech was awarded to Mr. **Bonthu Mani Hemanth Reddy (Computer Science & Engineering)**. Institute Gold Medals were presented to Ms. **Safa Fathima Rafeek** for Excellence in Academics and Co-Curricular Activities (UG), Ms. **Manisha Thangadurai** for the highest CGPA in M.Sc./M.A., Mr. **Siddharth Agrawal** for the highest CGPA in M.Tech./M.Des., and Mr. **Guna Sekhar Reddy Panaganti** for Excellence in Academics and Co-Curricular Activities (PG).

The Convocation also marked two important academic milestones with the graduation of the **first batch of the B.Tech programme in IC Design & Technology** and the **first graduating cohort of the IITH–Deakin University Joint Doctoral Programme**, underscoring the Institute's commitment to interdisciplinary education, international collaboration and future-ready engineering programmes. IIT Hyderabad further announced the launch of several new academic programmes in **Critical Minerals, Defence Technology, Photonics, Industrial Metallurgy, Integrated Computational Materials Engineering, AI in Chemical Engineering, Computational Chemical Engineering, and Product-Based PhD**, aligned with India's rapidly evolving technology landscape and national priorities.

During the Convocation, IIT Hyderabad also unveiled its official **Sanskrit caption — "नवोन्मेषेण देश निर्माणम्" (Navonmeṣeṇa Deśa Nirmāṇam)**, meaning **"Nation Building through Innovation."** Unveiled by **Prof. B. S. Murty, Director, IIT Hyderabad**, the caption reflects the Institute's shared vision of advancing knowledge, nurturing talent, and developing technologies that address societal challenges while contributing to the realization of a **Viksit Bharat**. Developed through suggestions from students, faculty and staff, the caption embodies IIT Hyderabad's belief that innovation is the driving force behind national development and its enduring commitment to **"Inventing & Innovating in Technology for Humanity."**

Addressing the graduating students, **Dr. Padma Subrahmanyam** called upon them to combine scientific excellence with India's rich intellectual and cultural heritage.
She said :

"Science and Arts are the two eyes of our Bharat Mata. Science protects our physical well-being, while the Arts awaken the intangible divinity within human beings. Education is 'Vidya'—that which liberates. It is time that modern technology draws inspiration from ancient wisdom. You are the crème of the intelligentsia of your generation, and I hope you will synthesise modern scientific thought with the invaluable wisdom of our past to create a better future for humanity."

**Dr. B. V. R. Mohan Reddy, Chairperson, Board of Governors, IIT Hyderabad, said:**

"In just eighteen years, IIT Hyderabad has established itself among India's leading institutions through excellence in education, research, innovation and entrepreneurship. The Institute's growing global recognition and research impact reflect the collective efforts of our faculty, students, staff, alumni and partners, and demonstrate what can be achieved through vision, collaboration and perseverance.

As you graduate today, remember that your education is not defined merely by the knowledge you have acquired, but by how you use it. The future belongs to those who combine innovation with integrity, ambition with humility, and success with service. Think beyond careers—build solutions, create institutions, improve lives, and contribute to shaping a stronger, self-reliant and developed India."

Presenting the Institute's Annual Report, **Prof. B S Murty, Director, IIT Hyderabad**, congratulated the graduating students and encouraged them to become responsible innovators and leaders.
He shared:

"The 15th Convocation marks a defining milestone in IIT Hyderabad's journey—not only because it celebrates our largest graduating class, but also because it witnesses the graduation of the first batch of our B.Tech programme in IC Design & Technology and the inaugural cohort of the IITH–Deakin Joint Doctoral Programme. These milestones reflect our commitment to building future-ready talent for emerging technologies and global research. To our graduating students, I say: the knowledge and values you carry from IIT Hyderabad are meant not only to shape successful careers, but also to solve real-world challenges, advance technology for humanity, and contribute meaningfully to a Viksit Bharat."

Prof. Murty highlighted IIT Hyderabad's remarkable progress during the year, including its rise to **588th in the QS World University Rankings 2027**, a **76-place improvement** from the previous year, and its entry into the **Global Top 400 in Engineering & Technology** in the QS World University Rankings by Subject. The Institute also strengthened its standing in the **QS Asia University Rankings**, while achieving a global rank of **123 in Citations per Faculty**, reflecting the quality and impact of its research. Further reinforcing its research excellence, **31 faculty members secured 46 positions in the Stanford–Elsevier Global Top 2% Scientists List 2025.**

The Director also highlighted several key milestones achieved during the year, including the establishment of new **Centres of Excellence**, the launch of **India's first Dai Nippon Printing (DNP) R&D Centre**, new industry collaborations with global partners, expansion of research in **6G Communications, Semiconductors, Critical Minerals, Autonomous Navigation, Healthcare, Additive Manufacturing and Sustainability**, and the Institute's continued growth as a leading innovation and entrepreneurship ecosystem with nearly **300 Start-ups** emerging from its campus.

As graduates walked across the stage to receive their degrees in the presence of proud parents, faculty members and peers, the ceremony celebrated not only academic excellence but also years of perseverance, resilience and innovation. Many of the graduating students will pursue careers in research, higher education, entrepreneurship, public service and

leading technology organisations across India and the world, contributing to national development and global technological advancement.

With its largest graduating class to date and continued progress in global rankings, research excellence, innovation, entrepreneurship and international collaborations, IIT Hyderabad reaffirmed its vision of nurturing future-ready leaders committed to **"Inventing & Innovating in Technology for Humanity."**

---

**About IITH:**

IITH, established in 2008, has reached a respectable position in academics, research, technology development, and Start-ups in a short span of 17+ years. In the National Institutional Ranking Framework (NIRF-2025), IITH is ranked 7th among Engineering institutes (crossing a first-generation IIT this year), and is ranked 6th in Innovation, while it has maintained its rank within the top 10 Engineering Institutes ever since NIRF was launched. IITH is ranked 588th in the QS World University Rankings 2027 and 270th in the QS Asian University Rankings 2026 (123rd globally in citations per faculty). IITH has recorded a major leap in the QS World University Rankings by Subject 2026, entering the global Top 400 in Engineering & Technology with a rank of 395, marking a sharp improvement from the 501–550 band in 2025. IITH secured 46 positions by 31 faculties in the Stanford /Elsevier Global Top 2% Scientists list 2025 across two categories. IITH has been striving for excellence with a motto of "Inventing & Innovating in Technology for Humanity (IITH)".

With 345+ full-time Faculty, 350+ non-teaching Staff and 5,660+ Students (PG+PhD students accounting for about 60%), IITH has a strong research focus with 5730+ R&D Projects worth of Rs. 1824+ Cr (Rs. 245+ Cr funding in 2025-26), 13,740+ Publications, 2,76,400+ Citations, 163 h-index, 778 Patents (250 Patents in 2025, i.e., 0.75 patents per faculty in 2025, making it possibly the best Indian institute in terms of patents filed per faculty in a year), and about 299 Start-ups (that have generated 1100+ jobs with a revenue of Rs. 1500+ Cr).

The thrust areas of research at IITH are: Next-Generation Telecommunications, Autonomous Navigation, Robotics & Intelligent systems, Semiconductors & Devices, Additive Manufacturing, Advanced Materials & Critical Minerals, Materials characterisation, Catalysis, Healthcare, Energy, Sustainability, Climate Change, Smart Mobility, EV technology, Quantum technologies, Computational Engineering, Design, AR/VR, Waste management, and Rural development.

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit *https://www.iith.ac.in/* || You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**

## IIT హైదరాబాద్ 15వ స్నాతకోత్సవం: అత్యధిక సంఖ్యలో విద్యార్థుల పట్టభద్రత (1,398 మంది విద్యార్థులు పట్టాలు పొందారు)

### పద్మవిభూషణ్ డాక్టర్ పద్మ సుబ్రహ్మణ్యం శాస్త్రీయ నైపుణ్యాన్ని భారతదేశపు శాశ్వత జ్ఞానంతో మేళవించేలా పట్టభద్రులకు స్ఫూర్తినిచ్చారు.

## Highlights

- **IC** డిజైన్ **&** టెక్నాలజీలో **B.Tech** మొదటి బ్యాచ్‌ల పట్టభద్రత మరియు **IITH–**డీకిన్ సంయుక్త డాక్టోరల్ ప్రోగ్రామ్ కీలకమైన విద్యాపరమైన మైలురాళ్లను సూచిస్తాయి.
- విద్యా ప్రతిభ మరియు సమగ్ర ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు **5** స్వర్ణ పతకాలు మరియు **44** రజత పతకాలు ప్రదానం చేశారు.
- ఐఐటీ హైదరాబాద్ తన అధికారిక సంస్కృత నినాదాన్ని "नवोन्मेषेण देश निर्माणम्" (నవోన్మేషేణ దేశ నిర్మాణమ్)గా ఆవిష్కరించింది. దీని అర్థం "నవోన్నత ఆవిష్కరణల ద్వారా దేశ నిర్మాణం", ఇది నవీనత ఆధారిత జాతీయ అభివృద్ధిపట్ల సంస్థ నిబద్ధతను మరింత బలపరుస్తుంది.

హైదరాబాద్, జులై 18, 2026: భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (ఐఐటీ హైదరాబాద్) తన 15వ స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సంస్థ చరిత్రలోనే అత్యధికంగా 1,398 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేసింది. ఈ వేడుకలో పట్టభద్రులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు మరియు విశిష్ట అతిథులు పాల్గొని విద్యా ప్రతిభ, నవోన్నతి, అలాగే పట్టభద్రుల జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన ఈ వేడుకను ఘనంగా జరుపుకున్నారు.

ఈ స్నాతకోత్సవానికి అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన భరతనాట్య కళాకారిణి, పండితురాలు మరియు ఐఐటీ హైదరాబాద్ విశిష్ట ఆచార్యురాలు పద్మ విభూషణ్ డా. పద్మ సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఐఐటీ హైదరాబాద్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి సభకు అధ్యక్షత వహించి పట్టాలను ప్రదానం చేశారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి సంస్థ వార్షిక నివేదికను సమర్పిస్తూ, గత ఏడాది విద్యా, పరిశోధన, నవోన్నతి, అంతర్జాతీయ భాగస్వామ్యాలు మరియు సమాజంపై సంస్థ చూపిన ప్రభావాన్ని వివరించారు.

ఈ ఏడాది పట్టభద్రులలో 489 మంది బి.టెక్, 527 మంది ఎం.టెక్, 192 మంది పీహెచ్.డి., 111 మంది ఎం.ఎస్సి., 40 మంది ఎం.డిజైన్, 18 మంది బి.డిజైన్, 11 మంది ఎం.ఏ., 5 మంది ఎం.ఎస్., మరియు 4 మంది డిప్లొమా ఇన్ ఇంజినీరింగ్ సైన్స్ విద్యార్థులు ఉన్నారు. ఇది ఐఐటీ హైదరాబాద్ విద్యా విస్తరణతో పాటు ఉన్నత విద్య మరియు అధునాతన పరిశోధనలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుంది

**List of Graduating Students - Class of 2026:**

| Sl.No. | Program | | No. of Degrees |
|---|---|---|---|
| 1 | BTech | | 489 |
| 2 | BDes | | 18 |
| 3 | Diploma in Engineering Science | | 04 |
| 4 | MA (Development Studies and Health, Gender & Society) | | 11 |
| 5 | MSc | | 111 |
| 6 | MDes | 27 | 40 |
| | MDes by Practice | 13 | |
| 7 | MTech | 458 | 528 |
| | MTech (From BTech conversion) | **4 | |
| | MTech (Direct BTech to PhD) | ***11 | |
| | MTech (PhD conversion) | **** 5 | |
| | Executive MTech | 6 | |
| | Online MTech | 44 | |
| 8 | MS (By Coursework) | | 5 |
| | MS (By Research) | | 1 |
| 9 | PhD | | 191 |
| | **Total** | | **1398** |

** 04 Students are being awarded BTech & MTech Degrees under Dual Degree conversion program
*** 11 Students are being awarded MTech and PhD Degrees under Direct BTech to PhD program.
**** 5 Student are being awarded MTech and PhD Degrees under Dual Degree conversion program

దీక్షాంతోత్సవంలో అత్యుత్తమ విద్యా ప్రతిభను గుర్తిస్తూ మొత్తం 5 స్వర్ణ పతకాలు (Gold Medals) మరియు 44 రజత పతకాలు (Silver Medals) ప్రదానం చేశారు. బి.టెక్‌లో అత్యధిక సమగ్ర సీజీపీఏ (CGPA) సాధించిన విద్యార్థికి ప్రదానం చేసే భారత రాష్ట్రపతి స్వర్ణ పతకం (President of India Gold Medal) ను కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన శ్రీ బొంతు మణి హేమంత్ రెడ్డి అందుకున్నారు. అండర్‌గ్రాడ్యుయేట్ (UG) విభాగంలో విద్యా ప్రతిభతో పాటు సహ-పాఠ్య కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు శ్రీమతి సఫా ఫాతిమా రఫీక్ కు, ఎం.ఎస్సి./ఎం.ఏ. లో అత్యధిక సీజీపీఏ (CGPA) సాధించినందుకు శ్రీమతి మనీషా ధంగదురై కు, ఎం.టెక్./ఎం.డిజైన్లో అత్యధిక సీజీపీఏ (CGPA) సాధించినందుకు శ్రీ సిద్ధార్థ్ అగ్రవాల్ కు, అలాగే పోస్ట్‌గ్రాడ్యుయేట్ (PG విభాగంలో విద్యా ప్రతిభతో పాటు సహ-పాఠ్య కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు శ్రీ గుణ శేఖర్ రెడ్డి పనగంటి**కు ఇన్‌స్టిట్యూట్ స్వర్ణ పతకాలు (Institute Gold Medals) ప్రదానం చేశారు.

ఈ స్నాతకోత్సవం మరో రెండు కీలక విద్యా మైలురాళ్లకు కూడా వేదికగా నిలిచింది. ఐసీ డిజైన్ & టెక్నాలజీ

బి.టెక్ కార్యక్రమం తొలి బ్యాచ్ మరియు ఐఐటీ హైదరాబాద్–డీకిన్ విశ్వవిద్యాలయం సంయుక్త డాక్టరల్ కార్యక్రమం తొలి బ్యాచ్ విద్యార్థులు ఈ సందర్భంగా పట్టాలు అందుకున్నారు. ఇది అంతరశాఖ విద్య, అంతర్జాతీయ విద్యా సహకారం మరియు భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఇంజినీరింగ్ విద్యను అందించాలన్న సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

అదేవిధంగా, భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలు మరియు జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా క్రిటికల్ మినరల్స్, డిఫెన్స్ టెక్నాలజీ, ఫోటోనిక్స్, ఇండస్ట్రియల్ మెటలర్జీ, ఇంటిగ్రేటెడ్ కంప్యూటేషనల్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్‌లో కృత్రిమ మేధస్సు (AI), కంప్యూటేషనల్ కెమికల్ ఇంజినీరింగ్ మరియు ప్రొడక్ట్-ఆధారిత పీహెచ్.డి. వంటి పలు కొత్త విద్యా కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు ఐఐటీ హైదరాబాద్ ప్రకటించింది.

స్నాతకోత్సవం సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ తన అధికారిక సంస్కృత నినాదమైన "नवोन्मेषेण देश निर्माणम्" (నవోన్మేషేణ దేశ నిర్మాణమ్) ను కూడా ఆవిష్కరించింది. దీని అర్థం "నవోన్నత ఆవిష్కరణల ద్వారా దేశ నిర్మాణం". ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి ఈ నినాదాన్ని ఆవిష్కరించారు. ఈ నినాదం విజ్ఞానాభివృద్ధి, ప్రతిభావికాసం మరియు సమాజ సవాళ్లకు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలన్న సంస్థ సంకల్పాన్ని ప్రతిబింబించడంతో పాటు వికసిత్ భారత్ నిర్మాణంలో తన వంతు పాత్రను తెలియజేస్తుంది. విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది నుంచి అందిన సూచనల ఆధారంగా రూపొందించిన ఈ నినాదం, జాతీయాభివృద్ధికి ఆవిష్కరణలే ప్రధాన చోదకశక్తి అనే ఐఐటీ హైదరాబాద్ విశ్వాసాన్ని, అలాగే "మానవాళి కోసం సాంకేతికతలో ఆవిష్కరణలు మరియు వినూత్న సృష్టి (Inventing & Innovating in Technology for Humanity)" అనే సంస్థ ధ్యేయాన్ని ప్రతిఫలిస్తుంది.

పట్టభద్రులైన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన డా. పద్మ సుబ్రహ్మణ్యం, శాస్త్రీయ ప్రతిభను భారతదేశం యొక్క గొప్ప మేధో మరియు సాంస్కృతిక వారసత్వంతో సమన్వయం చేసుకోవాలని వారికి పిలుపునిచ్చారు.

ఆమె మాట్లాడుతూ:"విజ్ఞాన శాస్త్రం మరియు కళలు మన భారతమాతకు రెండు కళ్లు వంటివి. విజ్ఞాన శాస్త్రం మన భౌతిక శ్రేయస్సును పరిరక్షిస్తే, కళలు మానవునిలో అంతర్లీనంగా ఉన్న దివ్యత్వాన్ని మేల్కొలుపుతాయి. విద్య అంటే ‘విద్య’—అంటే విముక్తిని ప్రసాదించేది. ఆధునిక సాంకేతికత ప్రాచీన భారతీయ జ్ఞాన సంపద నుండి స్ఫూర్తి పొందాల్సిన సమయం ఆసన్నమైంది. మీరు మీ తరం యొక్క అత్యుత్తమ మేధావులు. ఆధునిక శాస్త్రీయ ఆలోచనలను మన ప్రాచీన జ్ఞానంలోని అమూల్యమైన విజ్ఞానంతో సమన్వయం చేసి, మానవాళికి మరింత మెరుగైన భవిష్యత్తును నిర్మిస్తారని నేను ఆశిస్తున్నాను."

" ఐఐటీ హైదరాబాద్ పాలక మండలి **(Board of Governors)** ఛైర్‌పర్సన్ డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి మాట్లాడుతూ:

"కేవలం పద్దెనిమిది సంవత్సరాల వ్యవధిలోనే ఐఐటీ హైదరాబాద్ విద్య, పరిశోధన, ఆవిష్కరణలు మరియు వ్యవస్థాపకత (Entrepreneurship) రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ దేశంలోని ప్రముఖ విద్యాసంస్థలలో ఒకటిగా నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో సంస్థకు లభిస్తున్న గుర్తింపు, పరిశోధన రంగంలో సాధిస్తున్న ప్రభావం మా అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు మరియు భాగస్వాముల సమిష్టి కృషికి నిదర్శనం. దూరదృష్టి, పరస్పర సహకారం మరియు పట్టుదలతో ఎంతటి గొప్ప విజయాలను సాధించవచ్చో ఈ ప్రగతి స్పష్టంగా తెలియజేస్తోంది.

ఈ రోజు మీరు పట్టభద్రులుగా ముందుకు అడుగుపెడుతున్న సందర్భంగా, మీ విద్య అనేది మీరు సంపాదించిన జ్ఞానంతో మాత్రమే నిర్వచించబడదని, ఆ జ్ఞానాన్ని సమాజ ప్రయోజనాల కోసం ఎలా వినియోగిస్తారనే దానిపైనే దాని నిజమైన విలువ ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోండి. భవిష్యత్తు ఆవిష్కరణలను నిజాయితీతో, ఆశయాలను వినయంతో, విజయాలను సమాజ సేవతో మేళవించగల వారిదే. కేవలం ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించకుండా, సమస్యలకు పరిష్కారాలను సృష్టించండి, సంస్థలను నిర్మించండి, ప్రజల జీవితాలను మెరుగుపరచండి, అలాగే బలమైన, స్వావలంబనతో కూడిన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో మీ వంతు పాత్రను పోషించండి."

సంస్థ వార్షిక నివేదికను సమర్పించిన ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, పట్టభద్రులను అభినందిస్తూ, బాధ్యతాయుతమైన ఆవిష్కర్తలు మరియు నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

సంస్థ వార్షిక నివేదికను సమర్పించిన ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, పట్టభద్రులైన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, బాధ్యతాయుతమైన ఆవిష్కర్తలుగా, నాయకులుగా ఎదగాలని ప్రోత్సహించారు.

ఆయన మాట్లాడుతూ:"ఐఐటీ హైదరాబాద్ 15వ దీక్షాంతోత్సవం సంస్థ ప్రస్థానంలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. ఇది ఇప్పటివరకు అత్యధిక సంఖ్యలో పట్టభద్రులు డిగ్రీలు అందుకుంటున్న సందర్భంగా మాత్రమే కాకుండా, ఐసీ డిజైన్ అండ్ టెక్నాలజీ (IC Design & Technology)లో మా బి.టెక్ కార్యక్రమం తొలి బ్యాచ్, అలాగే ఐఐటీ హైదరాబాద్–డీకిన్ సంయుక్త డాక్టరల్ కార్యక్రమం (IITH–Deakin Joint Doctoral Programme) తొలి బ్యాచ్ పట్టభద్రులవుతున్న సందర్భంగా కూడా ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విజయాలు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలు మరియు ప్రపంచ స్థాయి పరిశోధన అవసరాలకు అనుగుణంగా భవిష్యత్ సన్నద్ధ ప్రతిభను తీర్చిదిద్దాలనే మా నిబద్ధతకు నిదర్శనం. ఈ రోజు పట్టభద్రులవుతున్న విద్యార్థులకు నేను చెప్పదలచుకున్నది ఒక్కటే—ఐఐటీ హైదరాబాద్ నుంచి మీరు పొందిన జ్ఞానం, విలువలు కేవలం విజయవంతమైన వృత్తి జీవితాన్ని నిర్మించడానికి మాత్రమే కాదు; వాస్తవ ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలను అందించడానికి, మానవాళి శ్రేయస్సు కోసం సాంకేతికతను అభివృద్ధి చేయడానికి, అలాగే వికసిత్ భారత్ నిర్మాణానికి అర్థవంతమైన సేవలు అందించడానికి ఉపయోగపడాలి."

ప్రొఫెసర్ మూర్తి గత ఏడాదిలో ఐఐటీ హైదరాబాద్ సాధించిన విశేష పురోగతిని ప్రస్తావించారు. QS ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ 2027లో గత ఏడాదితో పోలిస్తే 76 స్థానాలు మెరుగుపరుచుకొని ప్రపంచవ్యాప్తంగా 588వ ర్యాంకును సాధించడం, అలాగే QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ బై సబ్జెక్ట్లో ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగంలో ప్రపంచ టాప్-400లో స్థానం సంపాదించడం వంటి విజయాలను ఆయన వివరించారు. అదేవిధంగా, QS ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్లో కూడా సంస్థ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుందని, పరిశోధనల నాణ్యత మరియు ప్రభావానికి నిదర్శనంగా సిటేషన్స్ పర్ ఫ్యాకల్టీ (Citations per Faculty) విభాగంలో ప్రపంచవ్యాప్తంగా 123వ ర్యాంకు సాధించిందని తెలిపారు. పరిశోధనలో అత్యున్నత ప్రతిభను మరోసారి చాటుతూ, స్టాన్‌ఫోర్డ్–ఎల్సేవియర్ గ్లోబల్ టాప్ 2% సైంటిస్టుల జాబితా–2025లో సంస్థకు చెందిన 31 మంది అధ్యాపకులు మొత్తం 46 స్థానాలను దక్కించుకున్నారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ గత ఏడాదిలో సాధించిన మరికొన్ని ముఖ్యమైన విజయాలను కూడా వివరించారు. కొత్త సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపన, భారతదేశపు తొలి డ్రై నిప్పాన్ ప్రింటింగ్ (DNP) పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రం ప్రారంభం, ప్రపంచ ప్రముఖ సంస్థలతో కొత్త పారిశ్రామిక భాగస్వామ్యాలు, 6జీ కమ్యూనికేషన్స్, సెమీకండక్టర్లు, క్రిటికల్ మినరల్స్, స్వయంచాలక నావిగేషన్, ఆరోగ్య సంరక్షణ, యాడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ మరియు సుస్థిర అభివృద్ధి రంగాల్లో పరిశోధన విస్తరణ, అలాగే సంస్థ ప్రాంగణం నుంచి దాదాపు 300 స్టార్టప్‌లు రూపుదిద్దుకోవడం ద్వారా ఆవిష్కరణలు మరియు వ్యవస్థాపకతకు కేంద్రంగా ఐఐటీ హైదరాబాద్ మరింత బలోపేతమైందని తెలిపారు.

గర్వంగా వీక్షిస్తున్న తల్లిదండ్రులు, అధ్యాపకులు, సహ విద్యార్థుల సమక్షంలో పట్టభద్రులు వేదికపైకి వచ్చి తమ డిగ్రీలను అందుకోవడంతో, ఈ దీక్షాంతోత్సవం కేవలం విద్యా ప్రతిభను మాత్రమే కాకుండా, ఎన్నో సంవత్సరాల పాటు వారు ప్రదర్శించిన పట్టుదల, సహనశక్తి మరియు సృజనాత్మకతకు కూడా ప్రతీకగా నిలిచింది. ఈ పట్టభద్రుల్లో అనేక మంది పరిశోధన, ఉన్నత విద్య, వ్యవస్థాపకత, ప్రజాసేవ, అలాగే భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సాంకేతిక సంస్థల్లో తమ వృత్తి జీవితాన్ని కొనసాగిస్తూ, జాతీయ అభివృద్ధికి మరియు ప్రపంచ సాంకేతిక పురోగతికి విశిష్టమైన సేవలు అందించనున్నారు.

ఇప్పటివరకు అత్యధిక సంఖ్యలో పట్టభద్రులను అందించిన సంస్థగా నిలవడంతో పాటు, ప్రపంచ ర్యాంకింగ్స్, పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ, ఆవిష్కరణలు, వ్యవస్థాపకత మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాల్లో సాధించిన నిరంతర పురోగతితో, "మానవాళి శ్రేయస్సు కోసం సాంకేతికతలో ఆవిష్కరణలు మరియు నవకల్పనలు (Inventing & Innovating in Technology for Humanity)" అనే తన దార్శనికతకు కట్టుబడి భవిష్యత్‌కు సిద్ధమైన నాయకులను తీర్చిదిద్దే లక్ష్యాన్ని ఐఐటీ హైదరాబాద్ మరోసారి పునరుద్ఘాటించింది.

**ఐఐటీ హైదరాబాద్ గురించి:**

2008లో స్థాపించబడిన భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (ఐఐటీ హైదరాబాద్) కేవలం 17+ సంవత్సరాల స్వల్ప వ్యవధిలోనే విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి మరియు స్టార్ట్-అప్స్ రంగాల్లో విశిష్ట స్థానం

సంపాదించింది. **జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (NIRF-2025)**లో ఇంజినీరింగ్ విద్యాసంస్థల విభాగంలో 7వ స్థానం (ఈ ఏడాది ఒక తొలి తరం ఐఐటీని అధిగమిస్తూ) మరియు ఇన్నోవేషన్ విభాగంలో 6వ స్థానం సాధించింది. అలాగే, NIRF ప్రారంభమైనప్పటి నుంచి నిరంతరం దేశంలోని టాప్-10 ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో తన స్థానాన్ని నిలబెట్టుకుంటోంది.

QS ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్–2027లో ఐఐటీ హైదరాబాద్ 588వ స్థానం, QS ఆసియా విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్–2026లో 270వ స్థానం (ప్రతి అధ్యాపకుడికి సైటేషన్ల పరంగా ప్రపంచవ్యాప్తంగా 123వ స్థానం) సాధించింది. QS ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ బై సబ్జెక్ట్–2026లో ఇంజినీరింగ్ & టెక్నాలజీ విభాగంలో ప్రపంచంలోని టాప్-400లోకి ప్రవేశించి 395వ ర్యాంకు సాధించడం ద్వారా, 2025లోని 501–550 ర్యాంక్ బ్యాండ్ నుండి గణనీయమైన పురోగతి సాధించింది.

అలాగే, స్టాన్‌ఫోర్డ్ / ఎల్సెవియర్ గ్లోబల్ టాప్ 2% సైంటిస్ట్స్ జాబితా–2025లో రెండు విభాగాల్లో 31 మంది అధ్యాపకులు మొత్తం 46 స్థానాలను దక్కించుకున్నారు. "మానవాళి కోసం సాంకేతికతలో ఆవిష్కరణలు మరియు నవకల్పన" (Inventing & Innovating in Technology for Humanity) అనే ధ్యేయంతో ఐఐటీ హైదరాబాద్ నిరంతరం అత్యుత్తమత సాధనకు కృషి చేస్తోంది.

345కు పైగా పూర్తి కాల అధ్యాపకులు, 350కు పైగా బోధనేతర సిబ్బంది మరియు 5,660కు పైగా విద్యార్థులతో (వారిలో సుమారు 60% మంది పీజీ మరియు పీహెచ్.డి. విద్యార్థులు) ఐఐటీ హైదరాబాద్ బలమైన పరిశోధన ఆధారిత సంస్థగా ఎదిగింది. ఇప్పటివరకు ₹1,824 కోట్లకు పైగా విలువైన 5,730కు పైగా పరిశోధన & అభివృద్ధి (R&D) ప్రాజెక్టులు (2025–26లోనే ₹245 కోట్లకు పైగా నిధులు), 13,740కు పైగా పరిశోధనా ప్రచురణలు, 2,76,400కు పైగా సైటేషన్లు, 163 హెచ్-ఇండెక్స్, 778 పేటెంట్లు (వాటిలో 2025లోనే 250 పేటెంట్లు, అంటే ఒక్కో అధ్యాపకుడికి సగటున 0.75 పేటెంట్లు, దీంతో ఒకే సంవత్సరంలో ఒక్కో అధ్యాపకుడికి దాఖలైన పేటెంట్ల పరంగా భారతదేశంలో అగ్రగామి సంస్థలలో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది), అలాగే 299కు పైగా స్టార్ట్-అప్స్ (వాటి ద్వారా 1,100కు పైగా ఉద్యోగాలు మరియు ₹1,500 కోట్లకు పైగా ఆదాయం) సాధించింది.

ఐఐటీ హైదరాబాద్‌లో ప్రధాన పరిశోధనా రంగాలు నెక్స్-జెనరేషన్ టెలికమ్యూనికేషన్స్, స్వయంచాలక నావిగేషన్, రోబోటిక్స్ & ఇంటెలిజెంట్ సిస్టమ్స్, సెమీకండక్టర్లు & పరికరాలు, యాడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్, అధునాతన పదార్థాలు & క్రిటికల్ మినరల్స్, మెటీరియల్స్ క్యారెక్టరైజేషన్, క్యాటలిసిస్, ఆరోగ్య సంరక్షణ, శక్తి (ఎనర్జీ), సుస్థిర అభివృద్ధి, వాతావరణ మార్పులు (క్లైమేట్ చేంజ్), స్మార్ట్ మొబిలిటీ, ఎలక్ట్రిక్ వాహన (EV) సాంకేతికత, క్వాంటమ్ టెక్నాలజీలు, కంప్యూటేషనల్ ఇంజినీరింగ్, డిజైన్, ఆగ్మెంటెడ్ రియాలిటీ / వర్చువల్ రియాలిటీ (AR/VR), వ్యర్థాల నిర్వహణ మరియు గ్రామీణ అభివృద్ధి.తాజా సమాచారాన్ని తెలుసుకోవడానికి మా Instagram, LinkedIn, Twitter (X), Facebook మరియు YouTube సామాజిక మాధ్యమాలను అనుసరించండి.

మరిన్ని వివరాల కోసం సందర్శించండి:
https://www.iith.ac.in/

ఐఐటీ హైదరాబాద్ విడుదల చేసిన అన్ని పత్రికా ప్రకటనలు / ప్రెస్ నోట్లు చూడటానికి:
https://pr.iith.ac.in/press-release

సంప్రదించవచ్చు:
సెల్: 8331036099
ఈ-మెయిల్: pro@iith.ac.in